# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

తేది. 10-02-2026

సర్క్యులర్ నెం.02/2026

డియర్ కామ్రేడ్స్,

మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలతో...

తేది. 03-02-2026న ఎస్.ఎఫ్.టి.ఇ. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.ఇ.యు. నాయకులు డైరెక్టర్ హెచ్ .ఆర్. గారితో కలిసి సుదీర్ఘంగా చర్చించినారు ముఖ్యంగా 3వ వేజ్ రివిజన్‌ను తేది. 12-02-2026న జరుగు ఫుల్ బోర్డు మీటింగులో ఆమోదం తెలిపి డి.ఒ.టి.కి పంపుతామని తెల్పినారు, వేచి చూడాలి ముఖ్యంగా ఉద్యోగుల హెచ్.ఆర్. సమస్యలు చాలా కాలం నుండి పరిష్కరించబడతలేవని తమ నిరసను తెలియజేశారు. దానికి హెచ్.ఆర్.గారు స్పందించి తేది 18-02-2026 న సమావేశము జరుపుతామని చెప్పారు దానికి మన నాయకులు 13 సమస్యలపై ఒక మెమోరాండం ఇవ్వడం జరిగినది.

2) తేది. 25-01-2026న నల్గొండ జిల్లా 8 వ వార్షిక సమావేశము కా॥ లక్ష్మినారాయణ రెడ్డి గారి అధ్యక్షతన వి.ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగినది. ముందుగా జాతీయ జండాను కా॥ బి. సునిత గారు సర్కిల్ అధ్యక్షులు ఎగుర వేయగా, ఎన్.ఎఫ్.టి.ఇ. జండాను సర్కిల్ కార్యదర్శి ఎగురవేశారు

ఈ సమావేశానికి 35 మంది సభ్యులు హాజరైనారు. జిల్లా కార్యదర్శి కా॥ సుధాకర్ రెడ్డి గారు వార్షిక నివేదిక మరియు జమాఖర్చుల విషయం తెలియజేయగా, సభ ఆమోదించింది. వారు వచ్చిన అధితులందరినీ శాలువలతో సత్కరించారు. బి.ఎస్.ఎన్.ఎల్. లో వున్న పరిస్థితులపై సర్కిల్ అధ్యక్షులు మరియు కార్యదర్శి అన్ని వివరాలు తెలియజేశారు. ఆ తరువాత జరిగిన ఎన్నికలలో కా॥ ఎస్.కె. హబీబ్ పాషా అధ్యక్షులుగా, కా॥ వి. సుధాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షలుగా, మరియు కా॥ కె. కృష్ణ కుమార్ గార్లు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సమావేశాలకు కా॥ దుర్గారావు జిల్లా కార్యదర్శి ఖమ్మం మరియు కా॥ జి. కృష్ణా రెడ్డి ఎ.సి.ఎస్.సి.లు హాజరై అన్ని విషయాలు తెలియజేశారు. ఈ సమావేశాలు జయప్రదం కావడానికి కా॥ జి. కృష్ణారెడ్డి గారు చాలా చొరవ చూపారు, వారికి ధన్యవాదములు. వారు చివరిగా హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

3) మన కేంద్ర యూనియన్ కార్యవర్గ సమావేశములు మార్చి 14, 15 తేదీలలో పాట్నా పట్టణములో జరుగును.

4) కా॥ పి. విఠ్ఠల మూర్తి మాజీ సర్కిల్ కార్యదర్శి మరియు కోశాధికారి గారు తేది. 26-01-2026న 93 సం॥ల వయస్సులో స్వర్గస్తులైనారు. వారు ఎన్.ఎఫ్.టి.కి. ఎనలేని సేవలు అందించారు. వారి మరణం సందర్భంగా తెలంగాణ సర్కిల్ యూనియన్ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

5) తేది. 02-02-2026న ఎల్.ఐ.సి. యాజమాన్యం వారు జి.టి.ఐ. రెన్యువల్ గురించి సమావేశం జరిపారు. అంటే తేది. 01-03-2026 నుండి రెన్యూవల్ కావలసి వున్నది. గత పీరియడ్ (తేది. 01-03-2025 నుండి 28-02-2026)కు సంబంధించి 28,989 మంది ఎగ్జిక్యూటీవ్‌లకు 14,521 మంది జి.టి.ఐ.కి ఆప్షన్ ఇచ్చారు. వారు చెల్లించిన ప్రిమియం రూ. 14,40,90,154/-లు, అదే విధంగా 23,315 నాన్ ఎగ్జిక్యూటీలకు 6,369 మాత్రమే ఆప్షన్ ఇచ్చారు. వారు చెల్లించిన ప్రిమియం రూ. 3,46,30,404/-లు, దురదృష్ట వశాత్తు ఈ కాలంలోనే ఎగ్జిక్యూటీవ్ వారు 15 మంది చనిపోగా వారికి ఎల్.ఐ.సి. వారు రూ. 7,50,00,000/-లు చెల్లించారు. అదే విధంగా 43 మంది నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు మరణించగా వారికి రూ. 8,60,00,000/-లు ఎల్.ఐ.సి వారు చెల్లించారు. ఎల్.ఐ.సి ప్రిమియంలు తగ్గించమని యూనియన్లు కోరగా, ఎక్కువ మంది ఆప్షన్లు ఇచ్చినచో ఆలోచిస్తామన్నారు. కానీ ఈ సంవత్సరమునకు (తేది 01-03-2026 నుండి 28-02-2027) ఆప్షన్ ఇవ్వడానికి తేది. 09-02-2026 నుండి విండో ఓపెన్ చేస్తారు. అది తేది 13-03-2026 వరకు సమయం వుంటుంది. కావున ఎక్కువ మంది ఆప్షన్ ఇస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. దీనిలో ముఖ్యంగా ఈ సంవత్సరం మాత్రం పాత పద్ధతిలోనే ప్రిమియం చెల్లించాల్సి వుంటుంది. జి.ఎస్.టి. మాత్రం జి.టి.ఐ.కు వర్తించదని ఎల్.ఐ.సి. అధికారులు చెప్పారు. ఎవరైనా స్వతంత్రంగా పాలసీ చేసినచో జి.టి.ఐ. వర్తిస్తుందని చెప్పారు. కావున ఈ విషయాలు అందరికీ తెలియజేయాలని కోరుచున్నాను.

6) ఈ రోజు వరకు ఐ.డి.ఎ.పై డి.పి.ఇ. ఆర్డర్లు ఇవ్వలేదు, గుర్తించాలి.

7) గత సి.ఇ.సి. సమావేశము మరియు సెమినార్ తేది 03-07-2025న హైదరాబాద్‌లో జరిగినది దానికి సహకరించిన వారందరికీ మరో సారి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

**విప్లవాభివందనములతో...**

భవదీయుడు,

ఎ. రాజమౌళి

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ